సాక్షి పల్నాడు

ఆదివారం | 20 | అక్టోబర్ | 2024



పోలీస్ కవాతు

నగరంపాలెం: గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. జిల్లా కోర్టు సర్కిల్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పులిచింతలకు వరద

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు 1,18,890 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. 1,20,577 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం 44.1812టీఎంసీల నీరు నిల్వ ఉంది.

వైభవంగా వార్షికోత్సవం



ఫిరంగిపురం: మండలంలోని వేమవరం అడ్డ రోడ్డు వద్దనున్న అభయాంజనేయస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి నాగవల్లీదళాలతో పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

సకాలంలో టీకాలు అందించాలి



పెదకూరపాడు : పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం, 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి గీతాంజలి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న టీకాలపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. సకాలంలో టీకాలు అందించాలని, రికార్డులను అప్డేట్‌గా ఉంచాలని సూచించారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



అచ్చంపేట: పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రుద్రవరం గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మండలంలో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రుద్రవరం గ్రామానికి చెందిన గడ్డం హనుమంతరావు(65) పశువులను మేపేందుకు రుద్రవరం–రోకటిగుంటవారిపాలెం గ్రామాల మధ్యగల పొలాలకు వెళ్లాడు. ఆ సమయంలో భారీ వర్షం కురవడంతో సమీపంలోని చెట్టు వద్దకు వెళ్లే సమయంలో పిడుగుపాటుకు గురయ్యాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2,519 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. బ్యాంక్ కెనాల్‌కు 591, తూర్పు కెనాల్‌కు 90, కొమ్మమూరు కాలువకు 1,020 క్యూసెక్కులు వదిలారు.

రూ.39.50 లక్షలు దారి దోపిడీ

మేదరమెట్ల: దొంగలు దారికాచి భారీ ఎత్తున నగదు దోచుకెళ్లారు. ఈ ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రఫీ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన తల్లం స్వరూప్ ఆయన బావమరిది భానుప్రకాష్‌తో కలసి గుంటూరులో బంగారం షాపు నిర్వహిస్తుంటారు. స్వరూప్ శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో గుంటూరు నుంచి చెన్నైకు బంగారం కొనుగోలు చేసేందుకు తెలిసిన వ్యక్తి లారీలో రూ.39.50 లక్షలు డబ్బులు తీసుకొని బయలు దేరారు. లారీ కొరిశపాడు మండలం పీ.గుడిపాడు జాతీయ రహదారి వద్దకు రాగానే నంబరు ప్లేటు లేని కారులో వచ్చిన నలుగురు లారీకి అడ్డంగా కారును పెట్టారు. వెంటనే కారు నుంచి దిగి స్వరూప్‌ను బెదిరించి కర్రల సంచిలో ఉన్న డబ్బులు తీసుకొని స్వరూప్‌ను కారులో ఎక్కించుకున్నారు. కారులో తిమ్మనపాలెం గ్రోత్‌సెంటర్ వద్దకు తీసుకువెళ్లారు. ఎవరికైనా చెప్తే చంపివేస్తామని బెదిరించిన అగంతకులు తిరిగి వచ్చి పీ.గుడిపాడు జాతీయ రహదారి ప్రాంతంలో స్వరూప్‌ను దించి కారులో డబ్బులతో పారిపోయారు. ఈ సమాచారాన్ని శనివారం మేదరమెట్ల పోలీసులకు తెలియచేయడంతో ఎస్‌ఐ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

హుండీ కానుకల లెక్కింపు



పెదకాకాని: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం హుండీ కానుకల లెక్కింపు ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. పెదకాకాని శివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గుంటూరు శ్రీఅగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానం ఈవో ఎస్‌ఎల్‌టీ సౌమ్య పర్యవేక్షణాధికారిణిగా విచ్చేశారు. 90 రోజులకుగాను రూ.40,49,823 నగదు ఆదాయం చేకూరింది. 24.700 మిల్లీ గ్రాములు బంగారం, 432 గ్రాములు వెండి , విదేశాలకు చెందిన కరెన్సీ నోట్లు కూడా లభించినట్లు ఆలయ డీసీ తెలిపారు. అన్నప్రసాద హుండీ ద్వారా రూ.54,658 ఆదాయం చేకూరిందని వివరించారు.

నేడు స్మార్ట్...

రేపు ప్రీపెయిడ్

- ఆ తర్వాత మిగిలిన అన్ని సర్వీసులకు మీటర్ల ఏర్పాటు
- సెల్ ఫోన్ లాగే విద్యుత్‌లోనూ ముందస్తు రీచార్జి తప్పనిసరి
- పల్నాడు జిల్లా వ్యాప్తంగా 6.30 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు

తొలి విడతగా ప్రభుత్వ కార్యాలయాలలో శ్రీకారం

బెల్లంకొండ: సాంకేతికత అన్ని రంగాల్లో విస్తరిస్తోంది. తాజాగా విద్యుత్ శాఖలో మరో అడుగు ముందుకు పడుతోంది. ఇప్పటి వరకు విద్యుత్ వినియోగించిన అనంతరం యూనిట్ల ఆధారంగా విద్యుత్ బిల్లు చెల్లిస్తున్నాం. అయితే త్వరలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనుండడంతో ముందస్తుగా రీచార్జి చేసుకుని ఈ మేరకు వినియోగించుకోవాల్సి ఉంటుంది. బ్యాలెన్స్ అయిపోయిన వెంటనే మళ్లీ రీచార్జి చేసుకోవాలి. లేకపోతే చీకట్లో ఉండాల్సిందే.

తొలి అడుగు ప్రభుత్వ కార్యాలయాలు..

ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో మిగిలిన విద్యుత్ కనెక్షన్లకు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటులో విద్యుత్ శాఖ యంత్రాంగం నిమగ్నమైంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 6.30 లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వాటిలో సుమారుగా 18 వేలకు పైగా ప్రభుత్వ కార్యాలయాల కనెక్షన్లు ఉన్నాయి.

ఇప్పటికే దాదాపుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను అమర్చుతున్నారు. ఈ నూతన విధానం ద్వారా ప్రీపెయిడ్ మీటర్లకు ముందుగానే రీచార్జి చేయాల్సి ఉంటుంది. స్మార్ట్ మీటర్లను ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయంలో బిగిస్తున్నారు. ప్రస్తుతానికి ఆ మీటర్లలో సిమ్ కార్డ్ అమర్చలేదు. దశలవారీగా వాటిని ప్రీపెయిడ్ మీటర్లుగా మార్చనున్నారు.



బెల్లంకొండ మండలంలో పంచాయతీ బోర్ వద్ద స్మార్ట్ మీటర్ అమర్చుతున్న సిబ్బంది



స్మార్ట్ మీటర్

ఉపాధి కోల్పోనున్న మీటర్ రీడర్లు..

స్మార్ట్, ప్రీపెయిడ్ మీటర్లు అందుబాటులోకి వస్తుండడంతో దీని ప్రభావం విద్యుత్ మీటర్ రీడర్లపై పడనుంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 28 మండలాల పరిధిలో సుమారుగా 140 మంది వరకు మీటర్ రీడర్లు పనిచేస్తున్నారు. వీరందరూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఒక మీటరు రీడింగ్ తీసేందుకు రూ.3 చొప్పున వీరికి చెల్లిస్తున్నారు. స్మార్ట్ మీటర్ల రాకతో వీరంతా ఉపాధి కోల్పోనుండటంతో వారిలో ఆందోళన నెలకొంది.



ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో..



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ మీటర్లు ఉన్నచోట స్మార్ట్ మీటర్లు అమరుస్తున్నాం. దశలవారీగా పరిశ్రమలు, గృహ సర్వీసులకు అమలు చేయవచ్చు. వీటి ద్వారా రీడింగ్ యూనిట్‌లను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. నాణ్యమైన సరఫరా వినియోగదారులు పొందవచ్చు.

– పి.విజయ్‌కుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్, పల్నాడు జిల్లా

ప్రభుత్వ వసతి గృహంలో అపరిశుభ్రత

సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు జిల్లా న్యాయమూర్తి



వసతి గృహంలో గుట్కా, మద్యం సీసాలు

నరసరావుపేటటౌన్: ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అపరిశుభ్ర వాతావరణంపై 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల ఆదేశాల మేరకు న్యాయాధికారులు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని ఐదు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో న్యాయమూర్తి తనిఖీ చేశారు. రామిరెడ్డిపేట బాలుర వసతి గృహంలో ఖాళీ మద్యం సీసాలు, ఖాళీ గుట్కా ప్యాకెట్లు, మద్యం సేవించడానికి ఉపయోగించిన ప్లాస్టిక్ గ్లాసులు కనిపించాయి. దీంతో సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ విధమైన అపరిశుభ్ర వాతావరణం ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. తనిఖీల్లో పట్టణంలోని లింగంగుంట్ల, పెద్దచెరువు ప్రాంతాల్లోని ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహాలను పరిశీలించారు. పగిలిపోయిన స్విచ్ బోర్డులు, విరిగిన ఫ్యాన్‌లను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు.

దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

కారెంపూడి: హైకోర్టు ఆదేశాల మేరకు గురజాల 13వ జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని కారెంపూడిలోని మానసిక దివ్యాంగుల పాఠశాలను శనివారం సందర్శించారు. విద్యార్థులకు అన్నీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. బోధన తీరును న్యాయమూర్తి పరిశీలించారు. ఎస్‌ఐ వాసు పాల్గొన్నారు.

పేరేచర్ల–కొండమోడు రహదారి విస్తరణ

- రూ.880 కోట్లు మంజూరు
- నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- సత్తెనపల్లి మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు

సత్తెనపల్లి: తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం పేరేచర్ల నుంచి సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కొండమోడు వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి, వెన్నాదేవి, బృగుబండ, కందులవారిపాలెం,



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

రెంటపాళ్ల, పాకాలపాడు గ్రామ పంచాయతీల్లో రూ.77 లక్షలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్స్ నిర్మాణానికి శనివారం ఎంపీ శంకుస్థాపన చేశారు. రెంటపాళ్లలో నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడుతూ పేరేచర్ల–కొండమోడు నాలుగు వరుసల రహదారి విస్తరణకు రూ.880 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. సత్తెనపల్లి–మాదిపాడు రోడ్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తుందన్నారు. వెన్నాదేవిలో మండల పరిషత్ నిధులు రూ.1.50 లక్షలతో ఆధునికీకరించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ శేఖర్‌బాబు, ఈఓపీఆర్‌డీ అన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీఓ పాత్తూరి వెంకటనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ సింగ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కనికరించని ఖాకీలు

సివిల్ పంచాయితీ

- విచారణ పేరుతో ప్రతిరోజూ స్టేషన్‌కు రావాలంటూ ఆదేశం
- 15 రోజులుగా ఇదే తంతు
- స్థలం అమ్మాలంటూ బాధితుడిపై ఎస్‌ఐ ఒత్తిడి
- జోరు వానలోనూ స్టేషన్ ముందు పడిగాపులు
- మృతి చెందిన గొర్రెను స్టేషన్ వద్ద వదిలి వెళ్లిన బాధితుడు



జోరువానలో గొర్రెతో స్టేషన్ వద్ద బాధితుడు

వినుకొండ(నూజెండ్ల): సివిల్ పంచాయితీల్లో తలదూర్చవద్దు...స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరించండి...లేకుంటే చర్యలు తప్పవంటూ పోలీసు ఉన్నతాధికారులు నిత్యం వల్లించే మాటలు. కానీ అందుకు విరుద్ధంగా ఐనవోలు పోలీసుస్టేషన్ ఎస్‌ఐ వ్యవహార శైలి ఉంది. ఫిర్యాదుదారుకు మద్దతుగా స్థలం అమ్మాలంటూ బాధితుడిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రతిరోజూ స్టేషన్‌కు పిలిపించి వేధింపులకు గురిచేస్తున్నారు. శనివారం జోరువానలో స్టేషన్ ముందు తడుస్తూ బాధితుడు నిల్చున్నాడు. గొర్రె అనారోగ్యంతో ఉంది ఆస్పత్రికి తీసుకెళ్లాలని ప్రాధేయపడినా ఖాకీలు కనికరించలేదు. చివరకు చనిపోయిన గొర్రెను అక్కడే వదిలేసి వెళ్లిపోయిన సంఘటన. వివరాలు ఇలా...నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామానికి చెందిన కొలకలూరి రమణయ్య గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో ఇంటి స్థలం విషయంలో వివాదం ఏర్పడింది. కొలకలూరి మణికంఠ, శివల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కృష్ణారావు రమణయ్యను స్టేషనుకు పిలిపించాడు. విచారణ జరిపిన అనంతరం స్థలం ఫిర్యాదిదారులకు అమ్మాలని ఎస్‌ఐ ఒత్తిడి చేయసాగాడు. అయ్యా.. స్థలం ముగ్గురు అన్నదమ్ముల భాగస్వామ్యంలో ఉందని బాధితుడు చెప్పాడు. అయినా వినిపించుకోకుండా 15 రోజులుగా ప్రతి రోజూ స్టేషనుకు పిలిపించి ఉదయం నుంచి రాత్రి 10గంటల వరకు కూర్చోపెడుతున్నారు. తనపై కేసు నమోదు చేయండి కోర్టుకు వెళతానని వేడుకున్నప్పటికీ కేసు నమోదు చేయకుండా ఫిర్యాదు తీసుకుని వేధిస్తున్నట్లు బాధితుడు తెలిపాడు. శనివారం కూడా స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. గొర్రె చావు బతుకుల మధ్య ఉండడంతో కుమారుని సహాయంతో ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి బయలుదేరాడు. పోలీసుల ఆదేశాల మేరకు స్టేషన్‌కు వెళ్లి ఆరుబయటే జోరువానలో తడుస్తూ నిలబడ్డాడు. పోలీసులను ప్రాధేయపడ్డాడు. అయినా కసాయిలు కనికరించలేదు. చివరకు గొర్రె చనిపోవడంతో దానిని స్టేషన్ ముందు వదిలి వెళ్లిపోయాడు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



గొర్రె మృతి చెందడంతో వదిలి వెళ్తున్న బాధితుడు

డ్రగ్స్.. డేంజర్ బెల్స్!

- ప్రైవేటు ట్రావెల్స్‌లో యథేచ్ఛగా అక్రమ దందా
- తరచూ చిక్కుతున్న సరఫరాదారులు, విక్రేతలు
- వేడుకల మాటున విచ్చలవిడిగా వాడకానికి స్కెచ్
- మత్తు వలలో చిక్కి బంగారు భవిష్యత్తు నాశనం
- కొందరి అత్యాశకు బలవుతున్న ఎందరో యువత

సాక్షి ప్రతినిధి, గుంటూరు: పోలీసులకు శుక్రవారం పట్టుబడిన గుంటూరుకు చెందిన డొనాల్డ్, యూసఫ్ షరీఫ్‌ల నేపథ్యం జిల్లా పోలీసులను షాక్‌కు గురిచేసింది. డొనాల్డ్ తన టీంతో కలిసి ఈ దందా చాలా రోజులుగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. హోలీ పండుగ సందర్భంగా గుంటూరులో పెద్ద ఈవెంట్ నిర్వహించాడు. తాజాగా దసరా సందర్భంగా నల్లపాడు స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డులో దాండియా ఈవెంట్‌కు దరఖాస్తు చేశాడు. దీనికి నల్లపాడు పోలీసులు అనుమతి కూడా ఇచ్చారు. తర్వాత కొన్ని సంఘాల వారు దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీని కలవడంతో అనుమతులు రద్దు చేశారు. ఈవెంట్ జరిగి ఉంటే అందులో డ్రగ్స్ విచ్చలవిడిగా వినియోగించేవారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం అరెస్టు చేసినప్పుడు వీరి నుంచి భారీగా ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి ఎల్‌ఈడీ ల్యాంప్‌లో డ్రగ్స్ దాచి గుంటూరుకు తీసుకొచ్చారు. ప్రైవేట్ ట్రావెల్స్ వద్ద పార్సిల్ తీసుకునేందుకు వచ్చిన సమయంలో పోలీసులు రైడ్ చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. దాదాపు రూ.ఐదు



లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి ల్యాప్‌టాప్ కూడా స్వాధీన పరుచుకున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు... ఎవరికి విక్రయిస్తున్నారనే అంశాలపై దర్యాప్తు చేపట్టారు.

ఇవిగో నిదర్శనాలు

- మూడు నెలల క్రితం నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆ కేసులో చల్లా గోపి అనే వ్యక్తి కోర్టులో లొంగిపోయాడు. వారి నుంచి పది గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.
- తర్వాత పట్టాభిపురం, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి కూడా ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.
- కొద్ది రోజుల కిందట గుంటూరుకు చెందిన మస్తాన్ దర్గా ధర్మకర్త రావి రామ్మోహనరావు కొడుకు మస్తాన్ సాయిని డ్రగ్స్ కేసులో నార్కొటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు.
- గుంటూరు నగరంలో ఫేమస్ హోటల్ యజమాని కొడుకును కూడా డ్రగ్స్ కేసులో అదుపులోకి తీసుకుని 30 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా వీళ్ల డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడ్డారు. మస్తాన్ సాయి కూడా పలుసార్లు జైలుకు కూడా వెళ్లొచ్చాడు.
- నెల క్రితం గుంటూరుకు చెందిన అంకాల విజయ్, రోషన్‌లు హైదరాబాద్ నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి గుంటూరులో విక్రయించేందుకు తీసుకొచ్చారనే సమాచారంతో సెబ్ అధికారులు దాడులు చేశారు. వీరి నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.

మంగళగిరి ప్రాంతంలో ఎక్కువ..

ఎక్కువగా మంగళగిరి ప్రాంతంలోని ప్రైవేట్ యూనివర్సిటీతోపాటు గుంటూరు చుట్టుపక్కల ఉన్న మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్ పెడ్లర్స్ చెలరేగిపోతున్నారు. పెడ్లర్‌లు సంపన్నవర్గాల చెందిన విద్యార్థులు, యువతను బానిసలుగా మార్చి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అందుకు రావి మస్తాన్‌సాయి సెల్‌ఫోన్‌లో లభించిన ఎంతోమంది యువతులు, మహిళల వీడియోలే నిదర్శనంగా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఇటీవల ఓ కేసు విషయమై మాట్లాడినప్పుడు డ్రగ్స్ వాడుతున్న వారిని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. తీరు మారకుంటే వారిపై కూడా కేసులు పెడతామని హెచ్చరించారు. అయినా డ్రగ్స్ వినియోగం ఆగడం లేదని తెలుస్తోంది.

రాష్ట్ర జిమ్నాస్టిక్స్ ఓవరాల్ చాంపియన్‌గా గుంటూరు



గుంటూరు వెస్ట్(క్రీడలు): రాష్ట్ర జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ అండర్–14, 17 బాలబాలిక చాంపియన్‌షిప్–2024ను గుంటూరు జిల్లా కైవసం చేసుకుంది. మూడు రోజుల నుంచి స్థానిక బీఆర్ స్టేడియంలో జరుగుతున్న పోటీలు శనివారంతో ముగిశాయి. ద్వితీయ, తృతీయ స్థానాలలో తూర్పు గోదావరి, కడప జిల్లాలు నిలిచాయి. విజేతలకు డీఎస్‌డీఓ నరసింహారెడ్డి, సక్కు గ్రూప్ అధినేత మాధవి, రాయపాటి మమత బహుమతులు అందజేశారు. ఏపీ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సుబ్బారావు మాట్లాడుతూ పోటీలకు ఎంతో మంది సహకారం అందించారన్నారు. పోటీల నిర్వహణ భవిష్యత్తుకు ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని చెప్పారు.

క్లుప్తంగా

24 మండలాల్లో వర్షపాతం నమోదు

- జిల్లా మొత్తం 161.4 మి.మీ.
- అత్యధికంగా చిలకలూరిపేటలో 17.8 మి.మీ.

నరసరావుపేట: అల్పపీడ ప్రభావంతో గడిచిన 24 గంటల వ్యవధిలో జిల్లాలోని 28 మండలాలకు గాను 24 మండలాల్లో వర్షం కురిసినట్లు శనివారం అధికారులు తెలిపారు. అత్యధికంగా చిలకలూరిపేటలో 17.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా మొత్తం 161.4 మి.మీటర్ల వర్షం పడగా మాచర్లలో 6.2, వెల్దుర్తిలో 3.0, దుర్గిలో 9.2, రెంటచింతలలో 5.2, గురజాలలో 10.0 దాచేపల్లిలో 17.4, కారెంపూడిలో 4.2, పిడుగురాళ్లలో 12.2, మాచవరంలో 8.8, బెల్లంకొండలో 2.6, అమరావతిలో 0.4, సత్తెనపల్లిలో 1.2, రాజుపాలెం 1.6, నకరికల్లు 4.6, వినుకొండ 14.2 నూజెండ్ల 3.8, శావల్యాపురం 4.0, ఈపూరు 2.2, రొంపిచర్ల 5.0, నరసరావుపేట 1.4, ముప్పాళ్ల 16.4, నాదెండ్ల 3.2,, యడ్లపాడు 6.8 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. కాగా, జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జల్లులతో కూడిన వర్షం కురిసింది.

అన్ని పాఠశాలల్లో ఒకే పరీక్షల విధానం పాటిద్దాం

డీఈఓ వెంకటేశ్వర్లు

నరసరావుపేట ఈస్ట్: జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో అన్ని రకాల పరీక్షలను ఒకే సమయంలో నిర్వహించేందుకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. డీఈఓ కార్యాలయంలో శనివారం జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య అధ్యక్ష, కార్యదర్శులతో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో పాటు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో సెల్ఫ్ అసెస్మేంట్, సమ్మేటివ్ అసెస్మెంట్ తదితర పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పరీక్షలు నిర్వహించటం ద్వారా విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో పలువురు ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్‌ను సంప్రదించి తమ నిర్ణయాన్ని సోమవారం తెలియజేస్తామన్నారు. అలాగే 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి డీసీఈబీ నుంచి పరీక్షా పత్రాలను తీసుకునేందుకు అంగీకరించారు. సమావేశంలో డీసీబీ కార్యదర్శి కృష్ణనాయక్ పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్!

నరసరావుపేటటౌన్: గంజాయి విక్రయించే ముఠాను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో గంజాయి, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సేకరించిన సమాచారం మేరకు.. పట్టణంలోని వరవకట్ట, ఏనుగుల బజారు, రామిరెడ్డిపేట ప్రాంతాలకు చెందిన కొంత మంది యువకులు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారు. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐ చరణ్, సిబ్బందితో శనివారం దాడులు నిర్వహించారు. గంజాయి కలిగి ఉన్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుంచి సుమారు ఏడు కిలోల గంజాయి నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. విచారణలో ద్విచక్రవాహనాలు కూడా చోరీకి పాల్పడ్డామని నేరాన్ని అంగీకరించటంతో వారు ఇచ్చిన సమాచారంతో ఐదు ద్విచక్ర వాహనాలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందుతులను ఆదివారం కోర్టులో హాజరు పరచే అవకాశం ఉంది.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- డీఈఓ వెంకటేశ్వర్లు
- ఉమ్మడి గుంటూరుజిల్లా బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్ జట్లు ఎంపిక



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యాడ్మింటన్ జట్లు

నరసరావుపేట ఈస్ట్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం సాఫ్ట్‌బాల్, బ్యాడ్మింటన్ ఉమ్మడి గుంటూరుజిల్లా జట్లు ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన డీఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడా స్ఫూర్తి అలవడుతుందని తెలిపారు. క్రీడాస్ఫూర్తి ద్వారా విద్యార్థులు తమ నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరని వివరించారు. స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 28, 29 తేదీలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా మలికిపురంలోనూ, సాఫ్ట్‌బాల్ పోటీలు నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు చిత్తూరు జిల్లా అరగొండలో నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా అండర్–14, అండర్–17 బ్యాడ్మింటన్ పోటీలను శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.

బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో..

అండర్–17 బాలికల విభాగంలో.. వి.నందిత రామానుజం(ఆక్స్‌ఫర్డ్ స్కూల్, నరసరావుపేట), వి.తరుణి, పీవీఎల్ స్రవంతిదేవి(మున్సిపల్ బాలికల పాఠశాల, తెనాలి), షేక్ నశ్రిన్, పి.అమృత, (జెడ్పీ హైస్కూల్, దుగ్గిరాల), కె.కవిత(జెడ్పీ హైస్కూల్, పసుమర్రు), పి.హేమ(కేజీబీవీ, దుర్గి) ఎంపికయ్యారు.

అండర్–14 బాలికల విభాగంలో..

అండర్–14 బాలికల విభాగంలో వై.చిన్మయ్‌పరమేశ్వరి(నవోదయ), సిహెచ్.ఉజ్వలసుముఖి (శివాని విద్యానికేతన్), వి.హేమకావ్యచంద్ర(ఆక్స్‌ఫర్డ్), షేక్ పర్వీన్(జెడ్పీ హైస్కూల్, పసుమర్రు), బి.విక్టోరియారాణి (కేజీబీవీ, కారంపూడి), ఎం.అంజలి(జెడ్పీ హైస్కూల్, దుగ్గిరాల) ఎంపికయ్యారు.

బాలుర విభాగంలో..

బాలుర అండర్–14 విభాగంలో పొట్టిమూర్తి రోషన్, కె.సుమిత్, కె.కమల్‌కుమార్, ఏ.ప్రణవ్‌రెడ్డి, జి.అనురూప్, ఎస్.హేరంబగణేష్, అండర్–17 విభాగంలో డివిఎస్ కార్తీక్, షేక్.మహ్మద్‌నిసార్, వి.మనోజ్‌శ్రీసాయి, డి.గణపతి, జి.హర్షిత్ ఎంపికయ్యారు.

సాఫ్ట్‌బాల్ బాలికల విభాగంలో..

అండర్–14 బాలికల జట్టుకు కె.చందన, కె.దీవెన ఏంజెల్, పి.భూమి, డి.ఇందు, బి.ధనుజ, వి.శ్రీదేవి, డి.ప్రసన్న, టి.అభినయ్, బి.చందన, ఎస్.మోహన్‌లక్ష్మీ, ఎం.సాయిభవ్య, ఎం.విజయలక్ష్మీ, ఎస్.దేవమణి, సిహెచ్.బ్లెస్సీ, కె.యుక్త, షేక్.సైలు ఎంపికయ్యారు.

బాలుర విభాగంలో..

అండర్–14 బాలుర విభాగంలో పి.సుశాంత్, ఎస్.భుపేంద్ర, ఏ.వరప్రసాద్, టి.ప్రణయ్, షేక్.బాబా, పి.వెస్లీ, వి.రాకేష్, టి.యశ్వంత్, వి.మోహన్‌రెడ్డి, కె.క్రిష్, కె.రాము, కె.శివనాగరాజు, కె.భాను, ఎస్.జస్వంత్, ఎస్.క్రాంతికుమార్, జి.సాయి ఎంపికయ్యారు.

హ్యాండ్ బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక



హ్యాండ్ బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లతో సెలక్టర్లు

చిలకలూరిపేట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యాండ్‌బాల్ అండర్–19 బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు శనివారం ఏఎంజీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. పోటీలను ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి ప్రారంభించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అండర్ –19 ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకరరావు, సెలక్షన్ కమిటీ ఇన్‌చార్జి వేళాంగిణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్ –19 బాలికల విభాగం..

కె.నాగహర్షిత(తెనాలి), ఎస్‌డీ మారిన్(చిరుమామిళ్ల), ఆర్.గౌతమి(గుంటూరు), కె.బ్లేసి, జి.లక్ష్మి సుకన్య(నరసరావుపేట), డి.జనని(ఫిరంగిపురం), ఎం.ఐశ్వర్య(అంకిరెడ్డిపాలెం), పి.మరియాకీర్తి(నల్లపాడు), టి.ప్రవణిక(అమరావతి), ఎం.కీర్తి(ఆర్‌కే పురం), ఎస్‌కే ఫాతిమా ఫర్హానా(గుంటూరు), ఎం.అక్షయ, నిస్సిప్రియ, టి.మోహనశాంతి, ఎం.నాగమణి(చిలకలూరిపేట), కె.వెంకట త్రివేణి(సత్తెనపల్లి).

అండర్–19 బాలుర విభాగం,...

యూ చిన్నగోపి, బి.డాని, బి.వినయ్‌కుమార్, పి.నిఖిల్, టి.వంశీకృష్ణ, ఎల్.మోహనసాయి, జి.మనోజ్‌కుమార్, సిహెచ్.నాగసుజీత్, జి.అంకమ్మరావు, ఎం.పోతన్(చిలకలూరిపేట), పి.మొహమ్మద్ అల్తాఫ్(పసుమర్రు), ఎస్‌కే నాగుల్ షరీఫ్(గుంటూరు), కె.పవన్, రాజ్‌కుమార్(తెనాలి), ఎ.రాఘవేంద్ర(చేబ్రోలు), పి.మణిశంకర్‌రెడ్డి(పిట్టలవానిపాలెం).



ఉమ్మడి గుంటూరుజిల్లా సాఫ్ట్‌బాల్ జట్లు

నేటి నుంచి కేంద్ర బృందం పర్యటన

కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట: జిల్లాలో ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు జాతీయ స్థాయి మానిటరింగ్ కమిటీ పర్యటనకు అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో కేంద్ర పథకాల అమలుపై జాతీయ స్థాయి మానిటరింగ్ కమిటీ పర్యటనపై ఆయా అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎంజీఎన్ఆర్ఈ జీఎస్, సోషల్ అసిస్టెంట్స్, హౌసింగ్, స్వమిత్వ వంటి అనేక పథకాలపై క్షేత్రస్థాయిలో అమలు తీరును పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన అంశాలపై సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ స్థాయి టీము కారెంపూడి, మాచర్ల, మాచవరం, క్రోసూరు మండలాలలో పర్యటిస్తుందని పేర్కొన్నారు. కమిటీ పర్యటనపై ఆయా మండల ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పర్యటనకు సంబంధించి డ్వామా పి.డి. సిద్దలింగమూర్తిని నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. జాతీయ స్థాయి మానిటరింగ్ కమిటీ టీము లీడర్ లోహిత్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, జిల్లా అధికారులు డీఆర్‌డీఏ పీడీ బాలూ నాయక్, హౌసింగ్ పీడీ వేణుగోపాలరావు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వి.భాస్కరరెడ్డి, జిల్లా సర్వే అధికారి మధుకీర్తి, డి.యల్.డి.ఓ గ్రబు నాయక్ పాల్గొన్నారు.

రేపు ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

నరసరావుపేట ఈస్ట్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ అండర్–14 బాల బాలికల ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. నందిగామ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించనున్న పోటీలో పాల్గొనేందుకు 2011 జనవరి 1వ తేదీ తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డులతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9505143567లో సంప్రదించాలని కోరారు.

కానిస్టేబుల్‌పై కేసు

లక్ష్మీపురం: పట్టాభిపురం స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ దారి తప్పాడు. ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా ఆమె భర్తను హతమార్చుతానని బెదిరించాడు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌పై శనివారం కేసు నమోదు చేశారు. ఏటీ అగ్రహారం 4వ లైన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. వారి ఇంటి సమీపంలోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించే యెలిశెల్ల కిరణ్ నివాసం ఉంటున్నాడు. సెప్టెంబర్ 23వ తేదీన తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకు కిరణ్‌ను బాధితుడు నిలదీశారు. దీంతో విచక్షణరహితంగా కొట్టి, అంతు చూస్తానని కానిస్టేబుల్ బెదిరించాడు. బంధువులకు జరిగిన విషయం చెప్పి వారి సహాయంతో నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు.

ఉల్లాస్‌ను విజయవంతం చేయండి

డీఆర్వో వినాయకం



కలెక్టరేట్‌లో ఉల్లాస్‌పై అధికారులతో సమీక్ష చేస్తున్న డీఆర్వో వినాయకం

నరసరావుపేట: వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) కె.వినాయకం ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం యొక్క ముఖ్య లక్ష్యాలని పేర్కొన్నారు. అలాగే వృత్తి నైపుణ్యాభివృద్ధి, ప్రాథమిక విద్య సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించాల్సి ఉందని చెప్పారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించి షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి శిక్షణ పూర్తి చేసి నవంబర్ 5వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరక్షరాస్యులకు నవంబర్ రెండో తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు ప్రతిరోజు రెండు గంటల పాటు మొత్తం 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్‌మోహన్‌రావు, జిల్లా వయోజన నోడల్ అధికారి దేవరకొండ కృష్ణ, ఏపీవోలు మధు సూదన్, మల్లికార్జున, సూపర్ వైజర్లు రవి గోవర్ధన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుడు గల్లంతు

- మరొకరిని కాపాడిన స్థానికులు
- గుత్తికొండ పెద కాలువ వద్ద ఘటన



గల్లంతైన గుడె శ్రీను

పిడుగురాళ్లరూరల్: ఒక వ్యక్తిని కాపాడబోయి మరో వ్యక్తి గల్లంతైన ఘటన గుత్తికొండ పెద కాలువ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలపిన వివరాలు.. జూలకల్లు గ్రామానికి చెందిన గుడె శ్రీను, పాటిబండ్ల కిట్టు, మరో ముగ్గురు స్నేహితులు అప్పయ్య స్వామి మాల వేసుకున్నారు. వీరు ప్రతి రోజు మధ్యాహ్నం మెయిన్ కెనాల్ దగ్గరలోని జూలకల్లు పెద్ద కాలువ వద్ద స్నానం చేస్తున్నారు. శనివారం మధ్యాహ్న సమయంలో గుత్తికొండ పెద కాలువ వద్ద స్నానం చేసేందుకు వెళ్లారు. అయితే స్నానం చేస్తుండగా పాటిబండ్ల కిట్టు కాలువలో కొట్టుకుపోతుండగా కాపాడదామని గుడె శ్రీను(25) ఒడ్డు నుంచి ప్రయత్నిస్తుండగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం గుడె శ్రీను కూడా కాలువలోకి జారిపోయాడు. అయితే వెంటనే స్నేహితులు కేకలు వేయటంతో అటుగా వెళ్తున్న ఓ రైతు తన దగ్గర ఉన్న తాడుతో పాటిబండ్ల కిట్టును లాగారు. అయితే గుడె శ్రీనును కూడా లాగే ప్రయత్నం చేయగా తాడు అందకపోవటంతో గుడె శ్రీను నీటిలో కొట్టుకొని పోయాడు. పిడుగురాళ్ల పట్టణ పోలీసులు, వీఆర్వో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుడె శ్రీనుకు భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కొమ్మమూరు కాల్వలో బీటెక్ విద్యార్థి..



గాలింపు చేపట్టిన ప్రాంతం

తెనాలి రూరల్: తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామంలోని కొమ్మమూరు కాల్వలో గుంటూరుకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి గల్లంతైన సంఘటన శనివారం జరిగింది. విద్యార్థి బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు లాం లోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న రవీంద్ర (20) తన ఐదుగురు స్నేహితులతో కలిసి శనివారం ఉదయం సంగంజాగర్లమూడి వచ్చాడు. సంగమేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం గుడి ఎదురుగా ఉన్న కాల్వలో ఈతకు దిగారు. ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉండటంతో రవీంద్ర గల్లంతయ్యాడు. మిగిలిన వారు అతడి కుటుంబ సభ్యులకు, తెనాలి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మధ్యాహ్నం తెనాలి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి గాలించే ప్రయత్నం చేశారు. రవీంద్ర గల్లంతైన ప్రదేశంతోపాటు జాగర్లమూడి లాకుల వద్ద కూడా గాలింపు చేపట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. సాయంత్రం పొద్దుపోయే వరకూ గాలింపు జరిపినా ఆచూకీ దొరకలేదు. విషయం తెలుసుకున్న బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో సంగంజాగర్లమూడి చేరుకున్నారు. రవీంద్రకు తండ్రి లేడని, తల్లి గుంటూరు నగరపాలక సంస్థలో స్వీపర్‌గా పని చేస్తున్నారని తెలిసింది. రవీంద్ర సోదరుడు ఇంజినీరింగ్ చదువుతున్నట్లు బంధువులు తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ సీహెచ్. ప్రతాప్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై

సమాచారం ఇస్తున్నాడని దాడి

టీడీపీ, జనసేన నాయకుల అండతో రెచ్చిపోతున్న రౌడీషీటర్ హరి

మంగళగిరి: ఇసుక అక్రమ రవాణా వ్యవహారం రౌడీషీటర్ల మధ్య గొడవకు దారి తీసింది. మండలంలోని యర్రబాలెంకు చెందిన సురేష్ ఇసుక అక్రమ రవాణాపై అధికారులకు సమాచారం ఇస్తున్నాడనే కారణంతో శనివారం తాడేపల్లికి చెందిన రౌడీషీటర్ హరికృష్ణ తన అనుచరుడు రామకృష్ణతో కలిసి దాడి చేశాడు. కొంతకాలంగా తాడేపల్లి మండలం గుండిమెడ, ప్రాతూరు, చిర్రావూరు ఇసుక క్వారీల నుంచి హరికృష్ణ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడు. సురేష్‌పై దాడి ఘటనను వీడియో తీసిన యువకులు కొందరు జిల్లా ఎస్పీకి దానిని చేరవేశారు. ఎస్పీ ఆదేశాలతో హరికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరి గతంలో రాజధాని ప్రాంతంలో ఇసుక, మట్టి, ఇనుము దొంగతనం చేయగా పోలీసులు అరెస్ట్ చేశారు. తాడేపల్లిలో దారి దోపిడీలు, ఇసుక, మట్టి, అక్రమ మద్యం వ్యాపారాలతో స్థానికులను ఇబ్బంది పెడుతున్నాడు. తనకు టీడీపీ, జనసేన నాయకుల అండ ఉందని హరికృష్ణ పేర్కొంటూ, తనను ఎవరూ ఏమీ చేయరని సవాల్ విసురుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. హరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILE

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్‌చే స్త్రీ/పు।లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1బ్రాడీపేట గుంటూరు 9297309612, 9847807270

EDUCATION

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

SPOKEN ENGLISH

■ స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35 రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్ తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. విల్సా అశోక్ కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట,గుంటూరు Cell: 7780618307, 9440181403

REAL ESTATE

■ గుంటూరు సిటీలో గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర। జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్ముదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 62814 94079

■ ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే నం. JUNNUS ఏజెన్సీ. మేము మీరు కోరుకున్నా ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీ బడ్జెట్లో 2 రోజుల్లో చూపిస్తాం. నం।। 9701078858

FLAT FOR SALE

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ।।అ।।ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 9542757575

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 9542757575

■ రెడీ టు ఆక్యుపై 1 BHK-845 Sft ఫ్లాట్ అమ్మకానికి కలదు. 36 లక్షలు శ్రీశ్రీనివాస హోమ్స్ ఆర్టీసి కాలనీ, గుంటూరు. Ph: 9701162258, 7569916405

■ తాడేపల్లి పాతూరు రోడ్డులోYSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు USD:135 చ।।గ।। 92464 95388

■ పద్మిక నివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేట్ దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలే. ఫోన్ : 98481 10543, 88855 66086

HOUSE FOR SALE

■ విజయవాడలో & రాజధానిలో క్రొత్త బిల్డింగ్స్, అపార్ట్ మెంట్స్, స్థలాలు & నున్నలో మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో,లక్షన్నర అద్దె వచ్చే 25సెంట్ల గెస్ట్ హౌస్‌లు అమ్మకం. 9848207177

LAND FOR SALE

■ అమరావతి, రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు దారికి సమీపంలో డొంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: 99592 43663

■ విజయవాడ to హైదరాబాద్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4 ఎకరాలు కలదు. వరానిక్ బ్రిడ్జికి 300 మీటర్స్‌లో కోర్ క్యాపిటల్ అమరావతికి 7కి.మీ దగ్గరలో. సెల్: 93477 56501

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర।। 9703290782, 9700442419

PLOT FOR SALE

■ అమరావతి రాజధాని దగ్గరలోని తాడికొండ, పొన్నెకల్లులో అతి తక్కువ ధరలలో Open Plots అమ్మకమునకు కలవు. సంప్ర।। 9885051911

TOLET

■ Single Bed Room, Independent House for rent. మరియు ఒక షాపు అద్దెకు కలదు. మంచిఏరియా. అతి తక్కువ అద్దె. నో డిపాజిట్ 9708853423

■ తెనాలి మారీసుపేట ఎరువుల కొట్టు బజార్ అలీ బ్యాటరీ షాపు ఎదురుగా నూతనంగా నిర్మించిన 1700 Sft, 1st ఫ్లోర్, గ్రౌండ్‌ఫ్లోర్ కార్నర్ షాపులు–2 అద్దెకు ఇవ్వబడును. 9491581890

■ అరండల్‌పేట 11/1 లో 6-11-42 నందు 1st ఫ్లోరు ఆఫీసు పర్పస్‌కు రెంట్‌కు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 7396887273, 9492716403

TO-LET COMMERCIAL

■ తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 Sft ఫ్లోర్ వైజ్‌గా / మొత్తంగా లీజుకు / అమ్మకం & 790 గ।।లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ఫోన్ : 80880 28917

TOLET / LEASE

■ గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ ఫస్ట్ ఫ్లోర్ 1600 చ।।అ।। గల RCC బిల్డింగ్ హాస్టల్స్/ ఆఫీసులకు/ కమర్షియల్‌కు అనువైనది అద్దెకి ఇవ్వబడును. Cont: 7032137583

SERVICES

BOREWELLS

■ విజయవాడ బోర్‌వెల్స్4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

FOR SALE

■ ఉండవల్లి సెంటర్‌లో రన్నింగ్‌లో ఉన్న వెజ్ & నాన్ వెజ్ రెస్టారెంట్ అమ్మకానికి కలదు. సంప్ర।। 9848714795, 8143225068

LEAK PROFF

■ లీక్ ప్రూఫ్ వర్క్స్ 100%గ్యారంటీ. అపార్ట్‌మెంట్ రీమోడలింగ్ చేయబడును. స్లాబ్ లీకేజీ, వాటర్ ట్యాంక్ లీకేజీ, వాష్‌రూమ్ ఏరియా లీకేజీ & చెదల మందునివారణ, సంప్ర.గుంటూరు 7075558368

OLD AGE HOME

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు మనుషులు కావలెను. జీతము 12000 - 15000 + ఉచిత వసతి + భోజనము. ఫోన్: 9347556162, 8309615249

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం।। గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

SECOND SALE

■ స్కూల్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులకు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాతబెంచీలు అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ 9100069416

VASTHU

■ మీ ఇల్లు చూసి అంత కొలరి వాస్తు మార్పులు చెప్పబడును. కొత్త ఇంటి ప్లానులు 100% గ్యారంటీ ఇవ్వబడును. మీఇల్లుపూర్తయ్యే వరకు అందుబాటులో ఉండగలము. గౌరు వాస్తు యం. మన్నెయ్య 9640964570

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ 40సం।।లు గల ముస్లిం యువకుడు సొంత వ్యాపారం, ఆస్తిపరునకు 35–38 వయస్సు గల సంప్రదాయ యువతి కావలెను. సంప్ర।। 9440986978

WANTED

■ గుంటూరు పట్టాభిపురంలోని ట్రాన్ మీడియా ఫైబర్ నెట్ నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ (M) కావలెను. అ:10th, జీ:9000 7386600033

■ అమరావతిరోడ్, ఇన్నర్‌రింగ్‌రోడ్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు వర్క్ చేయుటకు అందమైన ఆకర్షణీయమైన కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను 9010243999

■ గుంటూరులోని మా సంస్థలో పనిచేయుటకు ట్యాలీ తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ బాయ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వర్కర్స్ కావలెను 9848436120

■ గుంటూరు సిటీ నందు జిరాక్స్ షాప్‌లో పనిచేయుటకు ఆడవారు కావలెను. తెలుగు టైప్ వచ్చిన వారికి ప్రాధాన్యత. వ:18–30 వర్క్ టైం: 9AM-6PM 8019244369

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు పనిచేయుటకు రిసెప్షన్ మేనేజర్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 7794946666

■ గుంటూరు సిటీ, మంగళగిరి లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో అకౌంట్స్ మరియు వివిధ విభాగాలలో పనిచేయుటకు B.Com/ M.Com/MBA/CA ఆర్టికల్స్/CA ఇంటర్ అర్హత కలిగి (MSఆఫీస్‌లో నాలెడ్జ్ కలిగి) కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థులు కావలెను. అర్హత అనుభవమును బట్టి మంచి జీతం మరియు ఇతర అలవెన్సెస్ ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15రోజులలో psshr.recruit @gmail.comమరియు pssundar@polisetty. com (పై రెండు) మెయిల్స్‌కు పంపగలరు.

■ Wanted Full Time & Part Time Mother Teachers Helping Teachers & Care Takers Tiny Tots School, 4th Lane, Brundavan Gardens & Mahatma Gandhi Inner Ring Road, Guntur. 9491475531, 9676855679

■ తెనాలిలో MS Office, Excelలో అనుభవం ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ: 10-15వేలు ఐతోనగర్, తెనాలి. లోకల్ వారికి ప్రాధాన్యం. 9490157852, 7815829957

■ గుంటూరులో పనిచేయుటకు ఆటోడ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఏరియా వారీగా కమీషన్ బేసిక్‌పై లైన్ సేల్స్‌మెన్, హాకర్స్ కావలెను. TVS XL వున్న వారికి ప్రాధాన్యత. 8142089909, 9032280008

■ గుంటూరు & తెనాలిలో YPD విద్యాసంస్థలైన B.Sc నర్సింగ్ కాలేజీలో పనిచేయుటకు M.Sc, B.Sc ఫ్యాకల్టీ PROలు, వార్డెన్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9440884200, 9346925687

■ ఆయిల్ షాప్‌లో పనిచేయుటకు గుమస్తాలు మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 7842345687, 8712346578

■ Wanted Receptionist (Computer) Nursing Staff (ANM or GNM) PRO & Degree qualifiaction. Cont : 7799200404, SIMS Hospital, Kothapet, Guntur

■ Montessori EM School GNT Requires Teachers, Incharges and PET. Cont: 63050 28254

■ గర్ల్స్ హాస్టల్ ఇన్‌చార్జీలుగా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 12000/- వరకు ఇవ్వబడును. Age: 20+. Qualification: SSC. ఉచిత భోజనం మరియు వసతి ఇవ్వబడును. పనిచేయు స్థలం: గుంటూరు. Master Minds. Contact: 91000 24059

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్లు, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. రూం+ భోజన సౌకర్యం కలదు. సంప్ర: 91603 20319

■ నరసరావుపేట దగ్గర యలమంద ఊర్లో ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ డ్యూ: 8 గం, జీతం: 11000/- & సె।। గార్డులు కావలెను, డ్యూటీ : 12 గం, జీతం: 10,500/- + ఇన్సెంటివ్స్, PF, ESI, రూమ్ + భోజనం. 73866 88787

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818892

■ ప్రముఖ నిధి బ్యాంకు నందు పని చేయుటకు సేల్స్ మేనేజర్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : Rs.18,000/- నుండి 28,000/- వరకు + ఇన్సెంటివ్స్. సెల్ : 83282 81861.

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలి కాలర్స్ (శాలరీ) & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ (కమీషన్) కావలెను. Age: 21-40, గుంటూరు.. లోకల్ వారు మాత్రమే. 8121502699, 7075569996

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పనిచేయుటకు వెజ్, నాన్‌వెజ్ కిచెన్ ఇన్‌చార్జ్, నాన్ వెజ్ చైనీస్ మాస్టర్స్, కిచెన్ అసిస్టెంట్స్, సౌత్ ఇండియన్ కర్రీ మాస్టర్స్, రెస్టారెంట్ వెయిటర్స్ & బాయ్స్, మెయింటెనెన్స్(ఎలక్ట్రీషియన్స్) మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మంచి అనుభవం ఉన్న కార్ డ్రైవర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. సంప్ర: 4/1 అరండల్‌పేట, గుంటూరు. 99490 77525

■ ఒమేగా హాస్పిటల్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్ రూ. 475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు చెప్పే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.